# రాజేశ్వరి

## శైల కుమార్

చదువు కుంటున్న పుస్తకాన్ని ప్రక్కకునెట్టి విసుగ్గా ఒళ్లు విరుచు కున్నాడు డాక్టర్ రఘురామ్. టైం చూసాడు. సరిగ్గా ఒంటి గంట బుర్ర వేడెక్కినట్లు అనిపించింది టీ తాగి చదువుకుందామా లేక నిద్రపోదామా, అనుకుంటూ బయటకి చూశాడు మేఘాల్లేకుండా నిర్మలంగా గంభీరంగా వుంది ఆకాశం. మనిషి జీవితంలోని ఆశల్లా వెలుగుతున్నాయి నక్షత్రాలు శీతల శ్వేత కిరణ సామ్రాజ్యాన్ని పాలిస్తున్న ఏకైక చక్రవర్తిలా చంద్రుడు- ఉండి ఉండి చల్లటి గాలి వీస్తోంది. అందరూ నిద్ర పోయి కలలు కంటున్న వేళ ఫ్యాన్, శబ్దం తప్ప మరేవి విన్పించని వేళ నిశ్శబ్దపు గజ్జెలు కట్టుకుని రాత్రి ఏకాంతంగా నడచిపోతున్నవేళ.

కుర్చీలోంచి లేచి నిలబడి సిగరెట్ వెలిగించాడు జీవితంలో తనకంటూ ఏవరూ లేక అందరూ తన 'వాళ్లేనని అందరి కోసం బ్రతుకుతున్న వ్యక్తి డాక్టర్ రఘురామ్. యాభై ఏళ్ళ వయసు నెత్తిన కూర్చున్న శరీరం. పుస్తకాలతో నేస్తం.

నిద్రపోదామనుకుంటూ తలుపు దగ్గరగా వేసి మంచం పై వాలాడు రఘురామ్

"సార్" పిలుపు అమ్మాయి గొంతు ఇంత రాత్రిపూట ఎవరా అనుకుంటూ లైటు వేసి తలుపు తీశాడు రఘురామ్.

ఎదురుగా రాజేశ్వరి. ధైర్యంలో రాజరాజేశ్వరిని పోలిన రాజేశ్వరి. ఎప్పుడూ నవ్వుతూ ఇతరులనునవ్వించే రాజేశ్వరి ఎంత నరకయాతన అనుభవిస్తున్నా ఇతరులకు నవ్వు తప్ప మరేం కనిపించనివ్వక చిలిపితనం ముసుగులో గంభీరతను దాచుకున్న రాజేశ్వరి. మనసు పొరల్లో సమస్యల అలలు చెలరేగుతున్న సాగరమంత నిండుగా

వుండే రాజేశ్వరి గులాబీల మెత్తదనా నికి, మల్లెల సౌరభం తోడయి వెన్నెల వేదికమీద ఎర్రతలువ రేకుపై వుంచిన స్వచ్ఛమైన ముత్యం లాంటి రాజేశ్వరి.

అంత రాత్రి పూట ఆమెను చూసి ఆశ్చర్యపోయాడు రఘురామ్

"ఏమిటి రాజీ యింత రాత్రి పూట వచ్చావు"

"ముందు లోపలికి రానివ్వండి చెబు తాను" అంటూ బ్యాగ్ తీసుకుని వచ్చి లోపల పెట్టింది

"అమ్మకు ఆరోగ్యం బాగాలేదా"

"అదేం కాదు. అమ్మ కూడా వచ్చింది. వుండు ముందు ఆమెను లోపలకి తీసుకురానీ" అంటూ బయటి కెళ్ళి ఓ బ్యాగ్‌తో సహా వాళ్ళ అమ్మను తీసుకువచ్చింది.

"కూర్చోండి" అన్నాడు రఘురామ్

కూర్చున్నారిద్దరూ. ఇద్దరినీ పరిశీల నగా చూశాడు. ఏడ్చి అలసి పోయిన ట్టున్నాయి మొహాలు మరింత పరిశీల నగా చూశాడు రాజేశ్వరిని. మొహ మంతా వాడిపోయి ఉంది. ఏమిటో మళ్ళీ గొడవ జరిగినట్టుంది. తనలో తనే అనుకున్నాడు పేలగా కనిపిం చింది రాజేశ్వరి ఆ క్షణం ఆయనకు. రేపు నువ్వు చచ్చిపోతావు అంటే "అలాగా వుండండి అయితే చాలా పనులున్నాయి. పూర్తిచేసి పోవడానికి పది నిముషాల ముందు వచ్చి మాట్లాడు తాను" అంటూ నవ్వుతూ ధైర్యంగా వెళ్ళగలిగే రాజేశ్వరి. సైగల్ నుంచి బాలు వరకూ అందరి గానాన్ని విని ఆనందించగల రాజేశ్వరి. శోభా నాయు డునీ, జయమాలిని నీ సమంగా అభినం దించగల రాజేశ్వరి ఏమిటి యింత పేలగా కనిపిస్తోంది.

"ఏం జరిగింది రాజీ" అడిగాడు.

"ముందు కాఫీ కావాలి, తాగి తరు వాత చెబుతాను" అంది.

"భోంచేశారా"

"లేదు"

"మరిబిస్కట్లు బన్ను తీసుకురానా"

"అవేం వద్దు కాఫీ చాలు" అంది.

ఇక చెప్పినా వినదని దగ్గర్లో వున్న ఓ బంక్ కెళ్లి కాఫీ తెచ్చియిచ్చాడు ఇద్దరికి.

"ఇప్పుడు చెప్పు ఏం జరిగింది" కుర్చీలో కూర్చుంటూ అడిగాడు రఘు రామ్.

"ఏముంది యింట్లోంచి వెళ్ళగొట్టే శారు" బాధగా నవ్వుతూ అంది.

"యింత రాత్రిపూట వెళ్ళగొట్టారా ఎవరు? కోపంగా అడిగాడు.

"ఇంకెవరు అక్క" బాధగా అంది.

"ఛీఛీ మరీ యింత అమానుషంగా ప్రవర్తించిందా?" అన్నాడు కోపంగా.



''పోనివ్వండి మరో సాయం చేయ గలరా" అడిగింది.

"ఏమిటి"

"ఒక టూడేస్ ఇక్కడే వుండే అవ కాశం వుంటుందా"

ఏమీ మాట్లాడలేక పోయాడు రఘు రామ్ చివరికి తప్పదన్నట్లు నిట్టూర్చి అన్నాడు, "రాజా ఇక్కడ నా సంగతి నీకు తెలీదా నేను తప్ప యింకెవరు వుండటానికి వీల్లేదు. ముఖ్యంగా ఆడ వాళ్ళు"

"పోనీ పేషంట్లుగా తెల్లవారే వరకు ండటానికి వీలవుతుందా"

"అలాగే రాజా. ఐ యాం వెరీ సారీ ాసం యిలాంటి సమయాలలో కూడా దుకో లేక పోతున్నాను" తల వంచు ని అన్నాడు.

"ఎందుకండి బాధ అది మా పరి ితి అయినా వాళ్లు అర్ధరాత్రి తరిమే ునా, ఆత్మీయంగా కొంత సేపయినా ుశ్రయం యిస్తున్నాడు చాలు" అంది.

"మరి తెల్లారితే ఏం చేస్తావు రాజీ" ేదానంగా అడిగాడు

"ఏం చెయ్యడమేమిటి, రాజాలా ునుకోక రాజీపడటం ప్రారంభిస్తే ఏమయినా చెయ్యొచ్చు" అంది నిరాశగా.

"అలా అని తొందర పడద్దురా జీ"

"ఇప్పటికే ఆలస్యం చేశాను. మని షిని శాసించి నడిపించేవి పరిస్థితులే, సార్'' అంది.

ఆమె గురించి ఆలోచనల్లో పడ్డాడు. డాక్టరు రఘురామ్

o o o

ఒంగోలులో స్కూలు టీచరుగా పని చేస్తున్న సీతారామయ్య రెండవ కూతురు రాజేశ్వరి. ఆమె అక్క శాంత. మంచి పేరు తప్ప మరేం సంపాయిం చుకోలేకపోయాడు సీతారామయ్య శాంత పెళ్ళి చెయ్యటానికే విపరీతంగా కష్ట పడ్డాడు ఆయన శాంతను మద్రా సులో సినీస్టిల్ ఫోటో గ్రాఫర్‌గా పని చేస్తున్న విజయ్ కిచ్చి చేశాడు శాంత పెళి అయ్యేసరికి సీతారామయ్య కళ్ళ ముందు కష్టాలు, అప్పులు తప్ప మరేం కనిపించలేదు,

బి ఏ మొదటి సంవత్సరంలో చేరింది రాజేశ్వరి కాలేజీ అందరిలోకి చలాకీగా వుండేది. అందరితోను గల గలా మాట్లాడేది రాజేశ్వరి ఒక్కటే ఎవ్వరినీ హద్దులు దాటనిచ్చేది కాదు.

ఓ రోజు ఓ లెక్చరర్ యింటికి పిలిచి చెయ్యి పట్టుకునే సరికి చెంప పగలగొట్టింది రాజేశ్వరి.

"యిష్టం లేకపోతే చెప్పచ్చు కాని యిలా చేస్తావా"

"శంకర్రావ్ నేను కొట్టింది ఇష్టం వుందో లేదో చెప్పటానికి కాదు"

"మరి"

"మనసులో కోరిక పెట్టుకొని,

ఆమె కళ్లు, మనసు మాత్రం బాధతో మెలి తిరిగి పోయింది మంచులా దుఃఖం గడ్డకట్టుకు పోయింది ఆమెలో.

దహన క్రియలు పూర్తయ్యాయి తల్లిని చెల్లిని మద్రాసు వచ్చేయ్య మంది శాంత మహా నగరంలో ఏదో ఒక ఉద్యోగం దొరక్క పోతుందా తల్లిని పోషించుకోలేనా అన్న నమ్మ కంతో మద్రాసు వచ్చింది తల్లిని తీసుకుని రాజేశ్వరి

గుడివాడలో ఫొటో స్టుడియో నడుపుతుండేవాడు శాంత భర్త విజయ్ విజయ్ చేత కాఫీలు సిగరెట్లు తాగే మిత్రులంతా అతను అక్కడ వుండ వలసిన వాడు కాదని, అతని పని తనా నికి మద్రాసులో వుంటే తమ సినిమా లకు ఫోటో గ్రాఫరుగా వుండమని నిర్మాతలు క్యూలో నిలబడతారని పొగిడేవారు. అతనిలో అణువంత నమ్మకం ఆకాశమంతై వున్న ఇల్లు, స్టుడియో అమ్మేసి మద్రాసు చేరు కున్నాడు విజయ్ అవకాశాలు రాక పోగా, ఆశ జారిపోగా మిగిలిన కెమె రాతో స్టిల్ ఫోటోగ్రాఫరుగా బ్రతుకును ఈడుస్తున్నాడు చివరికి ఇంట్లోకి మరో యిద్దరు వ్యక్తులు వచ్చేసరికి బరువు



మరింతగా పెరిగిందతడికి

తల్లిని, రాజేశ్వరిని ఒక నెల వరకు బాగా చూసుకుంది శాంత. ఆ తరువాత మెల్ల మెల్లగా ఆమెలో అసహనం చోటు చేసుకో సాగింది కుటుంబంలో ఏర్పడ్డ అశాంతికి, ఆర్థిక ఇబ్బందులకు కారణం వీళ్ళిద్దరే అనుకో సాగింది శాంత రోజు రోజుకు ఆమెలో పెరిగి పోతున్న అశాంతి భరించలేక చివరికి ఇద్దరినీ సాధించం మొదలు పెట్టింది

మద్రాసులో అడుగు పెట్టిన మరు క్షణం నుంచీ ఉద్యోగాలను అన్వేషించింది రాజేశ్వరి అవసరంలో వున్న అందమైన ఆడపిల్లను ఆదుకోవటం కంటే, ఆడుకోవటం వాడుకోవటం నేర్చుకుంది ఈ వేదభూమి ఉద్యోగం దొరకలేదు రాజేశ్వరికి దొరికిన ఉద్యోగాలలో ఒక్కరోజు కూడా వుండలేక పోయింది

ఆదాయం లేని జీవితంలో అశాంతి తప్ప ఆనందం వుండదు ఆవేదన తప్ప ఆహ్లాదం వుండదు. ఆ చిత్ర హింస మనసులోనే దాచుకుని నవ్వుతూ తిరిగేది రాజేశ్వరి

ఉద్యోగం రాకపోవటంతో ఎందుకయినా పనికి వస్తుందని బా తో కలిపి ఫోటోగ్రఫీ నేర్చుకోవటం ప్రారంభించింది మగాడితో తిరుగుతున్న రాజేశ్వరిని చూసి మరీ అశాంతికి, అనుమానాలకు గురయ్యింది శాంత. శాంతకు చెప్పలేక రాజేశ్వరిని లాలించలేక మధ్యలో తల్లడిల్లి పోయేది తల్లి.

సాయంత్రం అయిదయింది ఇంట్లోకి అడుగు పెడుతున్న రాజేశ్వరిని చూసి "ఇంతసేపూ ఎక్కడికి వెళ్ళావు" విసురుగా అడిగింది శాంత "బయటికెళ్ళానక్కా" జవాబిచ్చింది వస్తున్న కోపాన్ని ఆపుకుంటూ

"అదే ఎక్కడికని"

సమాధానం చెబితే ఇంకా రెచ్చిపోతుందని మౌనంగా వుండిపోయిం . రాజేశ్వరి

"అడిగేది నిన్ను కాదూ? ఆ రంయి రామ్ దగ్గరికేనా వెళ్ళింది" మరింత రెచ్చిపోతూ అంది శాంత


"ఔను"

"నీకేమన్నా బుద్ధుందా పెళ్ళి కావ పిల్లవి ఇలా పరాయి మగాడి దగ్గరకి వెళితే ఏమనుకుంటారు"

"నువ్వే కదక్కా నాకు జ్వరం వచ్చినపుడు ఆయన్ని పరిచయం చేశావు, మంచివాడని మనక్కావలసిన వాడని చెప్పావు"

"చెబితే మాత్రం రోజూ వెళ్ళమన్నానా

నేనను కోవడం కాదే రేపేమన్నా జరిగితే, అదుపులో పెట్టలేదని అంతా నన్నే అంటారు"




"అక్కా నా హద్దులేమిటో నాకు తెలుసు నాకూ ఆయనకూ స్నేహం తప్ప మరేం లేదంటే నమ్మవేం" కోపంగా అంది రాజేశ్వరి.

వయసులో వున్న పెళ్ళికాని ఆడ పిల్లకు మగవాళ్లతో ఏం స్నేహమే

అయినా ఈ తిరుగుళ్లు నాకు నచ్చవు బుద్ధిగా ఇంట్లో వుంటే వుండు లేదా "

"వెళ్లి పొమ్మంటావు. అంతేగా" సహనం చచ్చి అంది రాజేశ్వరి

వెళ్ళి పోతానక్కా ఏదో ఒక ఉద్యోగం దొరకగానే అమ్మను తీసుకుని మరీ వెళతాను. ఆ ఉద్యోగం విషయం మాట్లాడటానికే రఘురామ్ దగ్గరి కెళ్ళాను నువ్వేమరోలా అనుకున్నావు"

"అందుకోసం రోజూ వెళ్ళాలా"

"రోజూ వెళుతున్నది నా బాధ. నా ఆవేదనా చెప్పుకోటానికి"

"చెబితే తీరుస్తాడా"

"కనీసం వింటాడని, మనిషిగా అర్థం చేసుకుంటాడని"

ఊరికే తిని తిరుగుతూ నీకేం బాధలే"

సమాధానం చెప్పబోతున్న రాజేశ్వరిని లోపలికి పిలిచిం తల్లి

"శరీరానికే కాక మనసుకూ ఒక్కోసారి జబ్బు చేస్తుందని, దానికి మాటలతో మందివ్వాలని నిరాశలో లాలించి ధైర్యం చెప్పాలని ఈమెకేం తెలుసు" అనుకుంటూ తలిదగ్గరికి వెళ్ళింది రాజేశ్వరి.

కూతురు చేసె వెధప పనులకు తల్లి సమర్థింపు" అంటూ వంట ఇంట్లోకి వెళ్ళింది శాంత.

ఆ ఇంట్లో వున్నవి రెండే రెండు గదులు ఒకటి వంట చేసుకోవటానికి, మరోటి వుండటానికి. వంటగదిలోని నిద్రపోయేవారు తల్లి. రాజేశ్వరి

వర్షం వచ్చినపుడు ఆ గది కారి నిద్ర పోవటానికి వీలయేది కాదు అందరూ ముందరి గదిలోనే పడుకో వలసి వచ్చేది తనకూ తన భర్తకూ కనీస ఏకాంతం కూడా లేక పోతుందనే బాధ అంతర్గతంగా వుంది శాంతకు అన్ని అశాంతులు కలుపుతుని రాజేశ్వరిపై విరుచుకు పడేది

రోజు రోజు అక్క సాధింపులు, అనుమానాలు ఎక్కువ అ వ ట ం తో భరించలేకపోతోందిరాజేశ్వరి. మనిషిని నిలువునా కోస్తున్నట్లు రక్తం రాకుండా గాయమయేటట్టు మసి అంట కుండా మనసుని కాల్చినట్లు మాటలతో శరీరం దహించు పోయి హృదయం చచిచ పోయేట్లు మాట్లాడేది శాంత

o o o

"అసలేం జరిగింది రాజీ" అడి గాడు రఘురామ్ ఎప్పుడూ తన బాధ లన్నీ అతనితో చెప్పుకుని సేద దీరేది రాజేశ్వరి

"నిజానికేమీ లేదండీ, ఒక సినిమాకి స్టిల్ తీయ వలసి వచ్చి బావ వెళుతుంటే, ఆయనకు సహాయంగా నేనూ వెళ్ళాను. తిరిగి రావటంలో అనుకోకుండా ఆల స్యమై రాత్రి పద కొ ం డు న్నర కు వచ్చాము. దానితో నాకూ ఆయనకూ సంబంధం అంటగట్టి మాట్లాడింది అక్కయ్య వీధి వీధంతా నిద్ర లేచి వింతగా చూశారు. పెట్టెలు బయటికి విసిరేసింది వెళ్ళి పొమ్మని. ఆ అప మానం భరించలేక వచ్చేశాము" దీనంగా చెప్పింది రాజేశ్వరి.

నిట్టూర్చాడు రఘురామ్.

"వద్దండి మీరు బాధ పడవద్దు అసలు నామీద నాకే కోపంగా ఉంది నా చాతకానితనం మీద నాకే అసహ్యం గా వుంది నన్ను నమ్మి నాతో వచ్చే సిన అమ్మను ఏం చెయ్యాలని ఏలా చూడాలని తపన పడుతున్నాను నిజాయి తీని చంపుకోలేక పరిస్థితులతో రాజీపడి బ్రతకలేక బాధ"

ఏమి మాట్లాడలేక ఆలోచిస్తూవుండి పోయాడు రఘురామ్

"రాజా ఒక పని చెయ్యి నా ఫ్రెండ్ ఒకడు ఒక పత్రికను నడుపుతున్నాడు పొద్దున్నే వెళ్లి ట్రై చెయ్యి చూద్దాం, అన్నారు


"అలాగే వెళతాను" అంది ఏదో ఆశారేఖ కనిపించినట్లు?

"బాధపడి పిరికి దానివి కావద్దు రాజా. లెట్ అజ్ డూ సమ్ థింగ్. ఆయన అడ్రసు యిస్తాను. నువ్వే మేనేజ్ చేసుకోవాలి" అన్నాడు.

అలాగే అన్నట్టు తలూపింది.

o o o

"నమస్తే సార్" విష్ చేసింది రాజేశ్వరి






"నమస్తే ఏం కావాలి" అన్నాడు తలెత్తి చూసి ఆ పత్రిక యజమాని

"ఉద్యోగం కోసం వచ్చాను" అంది సూటిగా,

"ఉద్యోగమా ? ఇక్కడేం ఖాళీలు లేవే" అన్నాడు.

"లేవని తెల్సుసార్ కానీ మీరు అనుకుంటే యివ్వగలరు, అతితక్కువ ధరలో మీ వ్యాపారం పెంచే సాధనం దొరికినపుడు కాదనుకోరుగా" అంది. ఎలాగయినా ఉద్యోగం సంపాదించాలని పట్టుదల ఆమెలో.

పరిశీలనగా ఆమెను చూశాడు ఆయన ఉద్యోగం కోసం వచ్చి యిలా మాట్లాడుతుందే అనుకున్నాడు.

"నీ పేరు"

"రాజేశ్వరి"

"ఏం చదువు కున్నావు?"

"జీవితం నేర్పినంత;బ్రతకలేనంత కు వచ్చే కథల్లో మంచివి వ్యాపారానికి పనికి వచ్చేవి ఎన్నిక చెయగలిగినంత" అంది

"ఉద్యోగం అంటే కూరగాయలనుకున్నావా ఎప్పుడడితే అప్పుడు దొరకటానికి"

"అన్ని ఉన్నవాళ్ళకి కూరగాయలకన్నా ఉద్యోగాలు దొరకటమే తేలిక సార్" అంది విరాళగా,

"వ్యాపారం పెంచగలనని అంత నమ్మకం ఉందా నీకు"

"నమ్మకం మీదే ప్రపంచం నడుస్తుంది సార్"

"ఒక వేళ పెంచలేక పోతే?...."

ఛాలెంజ్ చేస్తున్నట్లు అడిగాడు,

"పెంచలేవని, ప్రతిభ లేదని అనిపిస్తే తీసేయండి" అంది తన మీద తనకు ఉన్న నమ్మకంతో.

"అయితే యిప్పుడు యివ్వాలంటావా" మళ్ళి మొదటి కొస్తున్నట్లు అన్నాడాయన

"యిద్దరుమనుషులు ఆత్మహత్యలు చేసుకోకుండా ఉండాలంటే యివ్వాలి" అంది.

"అలాగే అమ్మాయ్ ఖాళీలేకున్నా నీకిస్తున్నాను. కాని ఇది నీ ప్రతిభకు పరీక్ష-గుర్తుంచుకో" చిత్రంగా మాట్లాడు తున్న ఆ అమ్మాయికి వుద్యోగం ఇవ్వాలని పించిందాయనకు

అలా ఉద్యోగంలో చేరి కొంతవ రకు సెటిల్ అయిపోయింది రాజేశ్వరి.

ఆరు నెలల తరువాత హఠాత్తుగా ఓరోజు మళ్ళీ రఘురామ్ దగ్గరికి వచ్చింది. ఆరోగ్యం పరీక్ష చేయించు కుంది. కన్సల్టింగ్ రూంలోకి వచ్చి కూర్చున్నారిద్దరూ,

"సార్ తీసుకోవలసిన జాగ్రత్తలు చెప్పండి" అంది నవ్వుతూ.

"రాజీ ఎవరు దీనికి కారణం" అడి గాడు రఘురామ్.

"ఓ మగవాడు" అంది తేలిగ్గా

"రాజీ" కోపంగా అన్నాడు రఘురామ్.

"ఏం సార్ మీరూ నన్ను అసహ్యి హించుకుంటున్నారా? మీకూ నేను కోరి కలు ఆపుకోలేక పోయిన కామికురాలిగా కనపిస్తున్నానా" అంది మెల్లగా

"నో నో రాజీ. సెక్స్ ఈజ్ ఎ బయ లాజికల్ నీడ్ అని ఒప్పుకుంటాను. కాని పెళ్ళి కాకుండా తల్లి అయితే లోకం ఎలా చూస్తుందో నీకు తెలియదా"

"ఏమిటి సార్ లోకం, నాలో నేను నలిగి పోతున్నప్పుడు కాస్తంత సాను భూతి చూపించిందా లోకం? ఆకలికి నక నక లాడుతున్నప్పుడు కనీసం మంచినీళ్ళయినా యిచ్చిందా ఈలోకం? అలాంటిది నా వ్యక్తి గత జీవితం గురించి దీని కెందుకు? లోకాన్ని నేను కేర్ చెయ్యను సార్"

"పోనీ ఆతన్నే పెళ్ళి చేసుకో వచ్చుగా"

"చేసుకోవచ్చు సార్ కాని అతని భార్య ఒప్పుకోదు" అంది తేలిగ్గా

"వాట్! పెళ్ళయిన అతనితో ఆశ్చర్యంగా చూశాడు.

"ఏం సార్ మీరూ అలా అంటారు. నాకు అతనూ అతని అభిప్రాయాలు నచ్చాయి. అతని ద్వారా తల్లి కావాలను కున్నాను. అతనికి పెళ్ళి అయి దని తెలుసు, కానీ ఆయన నాకు కావాలి తప్పా" అంది

"పోనీ దీన్ని తీసేసుకుని వేరే పెళ్ళి చేసుకో రాజీ" అన్నాడు రాజీ ధోరణిలో రఘురామ్.

"అప్పుడది వ్యభిచార మవుతుంది సార్. శీలం అన్నది శరీరాని కన్నా మనసుకే ముఖ్యం కేవలం కోరికలు తీర్చుకోవటమే అనుకున్న దాన్నయితే ఈరోజు చాలా వున్నత స్థితిలో వుండే దాన్ని. నా కావల్సింది మనసు, నన్నర్థం చేసుకునే లాలన, నా స్వేచ్ఛను గుర్తించే సహృదయత జీవితంతో ఎలాగూ పెళ్ళి చేసుకోదలుచుకోలేదు. మనసున్న నాకు నచ్చిన మనిషికి చెల్లి నావాలనుకున్నాను అవుతున్నాను నా ఏకాంతాన్ని పోగొట్టేందుకు ఐసీడ్ ఎ బేబీ ఎవరేమనుకున్నా నేను పట్టించుకోను" అంది ఆవేశంగా

ఈ ప్రపంచం అర్థం చేసుకోలేక రాళ్ళతో కొట్టి చంపిన తత్త్వవేత్తల మూర్తి దర్శన మిస్తోంది రాజేశ్వరిలో ఒంటినిండా గాయాలవుతున్నా యుద్ధరంగాన్ని వీడి వెను దిరగని సైనికుని పట్టుదల, ధైర్యం ఆమెలో. ఆశయాల కోసం ఆత్మను బలిగా పెడుతున్న త్యాగధనుల హృదయపు నెత్తుటి బొట్టులా రాజేశ్వరి ★

---


శ్రీ

# వాత్స్యాయన కామసూత్రాలు

రచన

**ధనికొండ**

పద్మిని, చిత్రిని, శంఖిని, హస్తిని జాతుల స్త్రీ వర్ణనలతో (బొమ్మలతో) రతి రహస్యములు, చిత్రరతములు, ఆలింగన, చుంబన, నఖదంతక్షత, లైంగిక సంయోగ విశేషాలతోను, వశీకరణ యోగాల గురించి వ్రాయబడిన గ్రంథం.

త్రివర్ణ ముఖ చిత్రం వెల రూ 15-

పోస్టేజి అదనం అడ్వాన్సులేని ఆర్డర్లు పంపబడవు

**టాగూర్ పబ్లిషింగ్ హౌస్**

కాచిగూడ X రోడ్, హైదరాబాద్-27

ఫోన్-65212